# డిఫెన్స్ అండ్ సెక్యూరిటీస్

## జైతాపూర్ అణువిద్యుత్ కేంద్రం

మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా జైతాపూర్‌లో అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటుకు అక్కడి ప్రజల నుండి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రస్తుత జైతాపూర్ అణువిద్యుత్ కేంద్రం:**

❖ ప్రాజెక్టు మరియు గృహసముదాయాల కోసం భూమిని సేకరించారు.

❖ న్యూక్లియర్ పవర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పిసిఐఎల్) రాష్ట్ర ప్రభుత్వం మధ్య పునర్వాసానికి సంబంధించి ఒప్పందం కుదిరి అమల్లో ఉంది.

❖ పర్యావరణ మంత్రిత్వశాఖ నుండి చట్టబద్ధ పర్యావరణ; తీరప్రాంత నియంత్రణ జోన్ అనుమతులు లభించాయి.

# పథకాలు

## జాతీయ పోషకాహార మాసంగా సెప్టెంబర్

ప్రతీ ఏడాది సెప్టెంబర్ మాసాన్ని నేషనల్ న్యూట్రిషన్ మంత్ (జాతీయ పోషకాహార మాసం)గా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**ముఖ్యాంశాలు:**

❖ రాజస్థాన్‌లోని ఝుంఝుం ప్రాంతం నుండి 2018 మార్చి 8న భారత ప్రధానమంత్రి పోషణ్ అభియాన్ (నేషనల్ న్యూట్రిషన్ మిషన్) కార్యక్రమాన్ని ప్రారంభించారు.

❖ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా చిన్నారుల్లో స్టంటింగ్ (వయసుకు తగ్గ ఎత్తు లేకపోవడం) పోషకాహార లోపం, రక్తహీనత, తక్కువ బరువుతో జన్మించడం వంటి లోపాలను అధిగమించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం.

❖ అంతేకాక కౌమారదశ బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల పోషకాహార స్థాయిని పెంచుతారు.

❖ పరిపూర్ణమైన లక్ష్యాన్ని సాధించే విధంగా మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 768 జిల్లాలను 2020 నాటికి ఈ కార్యక్రమం పరిధిలోకి తీసుకొస్తారు.

❖ 'సాహిపోషణ్ - దేశ్‌పోషణ్' అనే దృక్పథంతో ఈ అభియాన్‌తో అనుసంధానమయ్యేందుకు మహిళా-శిశు అభివృద్ధి చేసింది.

❖ ఈ కింది పేర్కొన్న దారికోసం యోగా మార్గదర్శకాలను రూపొందించేందుకు కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆయుష్ మంత్రిత్వశాఖ నుండి తోడ్పాటును పొందుతోంది.

- కౌమార బాలికలు - గర్భిణీ స్త్రీలు - పాలిచ్చే తల్లులు - 3-6 సం॥ల మధ్య వయస్సుగల పిల్లలు.

# జాతీయాంశాలు

## నావికుల సంక్షేమం భద్రతపై భారత ప్రభుత్వ చర్యలు

భారతదేశ సముద్ర జలాల్లో వాణిజ్య నౌకల హైజాకింగ్ ద్వారా తలెత్తే సముద్ర భద్రత పరిస్థితులను నివారించేందుకు షిప్పింగ్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ఒక అంతర్ మంత్రిత్వ సంఘం (ఐఎమ్‌జిఒ)ను ఏర్పాటు చేసింది.

❖ వాణిజ్య నౌకల హైజాకింగ్, పైరసీ కోసం ప్రభుత్వం ఒక సంఘటిత ప్రణాళికను అమోదించింది మరియు సముద్రాలపై కమిటీ ఆఫ్ సెక్రటరీస్ ఆన్ యాంటీ పైరసీ అండ్ హైజాకింగ్ (సిఓఎస్ఎపిహెచ్) ను ఏర్పాటు చేసింది.

❖ ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్, కాంటాక్ట్ గ్రూప్ ఆఫ్ పైరసీ ఆఫ్ ది కోస్ట్ ఆఫ్ సోమాలియా (సిజిపిసిఎస్) ఇతర అంతర్జాతీయ వేదికలపై భారతదేశం క్రియాశీలకంగా పాల్గొంటుంది.

❖ భారత నావికులు వారి కుటుంబాలు సంక్షేమం కోసం సీఫేరర్స్ వెల్ఫేర్ ఫండ్ సొసైటీ (ఎస్‌డబ్ల్యూఎఫ్ఎస్) ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రిత్వశాఖ వెల్లడించింది.

## మిషన్ సత్యనిష్ఠ

ప్రజాపాలనలో నైతికతపై భారతీయ రైల్వే మిషన్ సత్యనిష్ఠ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది.

**కార్యక్రమ లక్ష్యాలు:**

❖ వ్యక్తిగత - ప్రజల జీవితాల్లోకి నైతిక విలువలు అవసరాలు అర్థం చేసుకునేలా ఉద్యోగులకు శిక్షణనివ్వడం.

❖ వ్యక్తిగత జీవితం-ప్రజల ఫిర్యాదులలో నైతిక డైలామాను చర్చించడం.

❖ నైతిక విలువలు సమగ్రతపై భారతీయ రైల్వే విధానాలను అర్థం చేసుకునేందుకు సహాయపడడం - అదే విధంగా ఉద్యోగుల పాత్రను పెంపొందించడం.

❖ అంతర్గత వనరులను ఉపయోగించుకోవడం ద్వారా అంతర్గత పాలనను అభివృద్ధి చేయడం.

## సంప్రదాయేతర హైడ్రోకార్బన్ల అన్వేషణ - వెలికితీత కోసం విధాన రూపకల్పన

షేల్ ఆయిల్ / గ్యాస్, కోల్‌బెడ్ మీథేన్ (సిబిఎమ్) మొదలైన సంప్రదాయేతర హైడ్రోకార్బన్ల అన్వేషణ, తవ్వకాలకు అనుమతినిచ్చే విధానానికి కేంద్ర కేబినెట్ ఆమెదం తెలిపింది.

❖ ఈ విధానం ఆమోదంతో 'వన్ హైడ్రోకార్బన్ రిసోర్స్ టైప్' నుండి పూర్తిగా "యూనిఫామ్ లైసెన్సింగ్ పాలసీ"కు బదిలీ జరుగుతుంది. యూనిఫాం లైసెన్సింగ్ పాలసీ అనేది ప్రస్తుతం హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ లైసెన్సింగ్ పాలసీ (హెల్ప్), డిస్కవర్డ్ స్మాల్డ్ ఫీల్డ్ (చిన్న క్షేత్రాల గుర్తింపు - డిఎస్ఎఫ్) విధానంలో అనువర్తనమై ఉంది.

**ప్రయోజనాలు:**

❖ అన్వేషించబడకుండా తవ్వకాలు జరుపకుండా ప్రస్తుత ఒప్పంద ప్రాంతాల్లో ఉన్న హైడ్రోకార్బన్ల రిజర్వుల వాస్తవికతకు ఈ విధానం అవకాశమిస్తుంది.

❖ ఈ విధాన రూపకల్పనతో అన్వేషణ మరియు ఉత్పత్తి కార్యకలాపాలలో/కొత్త పెట్టుబడులు; కొత్తగా హైడ్రోకార్బన్ నిల్వలను గుర్తించడం; అంచనాలకు తగ్గ దేశీయ ఉత్పత్తిని పెంచడం చేయవచ్చు. ఇది ఆర్థిక వ్యవస్థకు మరింత చేయూతనిస్తుంది.

**ఆవశ్యకత:**

❖ ప్రభుత్వ రంగ సంస్థల ఒప్పంద నిబంధనల ప్రకారం ఇప్పటికే అనుమతి పొంది కేటాయించబడిన ప్రాంతాలలో ఈ

సంప్రదాయేతర హైడ్రోకార్బన్ల అన్వేషణకు, తవ్వకాలకు కాంట్రాక్టర్లకు అవకాశం లేదు.

- ❖ అదేవిధంగా సిబిఎమ్ కాంట్రాక్టర్లు సిబిఎమ్ తప్ప ఏ ఇతర హైడ్రోకార్బన్‌లను అన్వేషించరాదు తవ్వకాలు జరుపరాదు.
- ❖ ఈ నేపథ్యంలో ఈ నూతన విధానాన్ని తీసుకొచ్చారు.

**కోల్‌బెడ్ మిథేన్:**

- ❖ ఇది ఒక సహజవాయువు సంప్రదాయేతర రూపం.
- ❖ దీనిని బొగ్గు నిక్షేపాలలో కనుగొంటారు.
- ❖ వృక్షాల అవశేషాలు బొగ్గుగా మారుతున్న బొగ్గు రూపాంతీకరణ ప్రక్రియలో సిబిఎమ్ ఏర్పడుతుంది.

## భౌగోళిక గుర్తింపు లోగో శీర్షిక ఆవిష్కరణ

- ❖ భౌగోళిక గుర్తింపు (జిఐ) ధృవీకరణ ఉత్పత్తుల కోసం ట్యాగ్‌లైన్ (ఉపశీర్షిక) మూడు రంగుల లోగోను ప్రభుత్వం ఆవిష్కరించింది.
- ❖ ఇప్పటినుండి జిఐ నమోదిత వస్తువులు ఈ లోగో, ట్యాగ్‌లైన్‌తో చెలామణి అవుతాయి.

**ట్యాగ్‌లైన్ “ఇన్‌వాల్యుబుల్ ట్రెజరర్స్ ఆఫ్ ఇంక్రెడబుల్ ఇండియా”**

**ముఖ్యాంశాలు:**

- ❖ భారతదేశంలో 320 ఉత్పత్తులు భౌగోళిక గుర్తింపు హోదా పొంది ఉన్నాయి.
- ❖ 38 జిఐ ఉత్పత్తులతో కర్నాటక తొలిస్థానంలో ఉండగా 32 ఉత్పత్తులతో మహారాష్ట్ర రెండోస్థానంలో ఉంది.
- ❖ 25 జిఐ ఉత్పత్తులతో తమిళనాడు మూడోస్థానంలో ఉంది.

**జిఐ ట్యాగ్:**

- ❖ ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాదేశిక ప్రాంతం నుండి మాత్రమే ఉనికిని కలిగి ఉన్న వ్యవసాయ, సహజ లేదా తయారీ ఉత్పత్తికి భౌగోళిక గుర్తింపు లభిస్తుంది.

## 14 లక్షల అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలకు మొత్తం 14 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు మంజూరయ్యాయి. కాగా వీటిలో 1.36 లక్షల కేంద్రాలు పట్టణ ప్రాంతాలకు కేటాయించారు.

- ❖ 2018 జూన్ 6 నాటికి 13.63 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు (గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు కలిపి) ఉనికిలో ఉన్నాయి.
- ❖ ఐసిడిఎస్ మానిటరింగ్ ఇన్‌ఫర్‌మేషన్ సిస్టమ్ ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం 13.63 లక్షల అంగన్‌వాడీ కేంద్రాల్లో 24.3 శాతం అద్దె భూముల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

**అంగన్‌వాడీ కేంద్రాలు (ఎడబ్ల్యూసి)**

- ❖ భారతదేశంలో గ్రామీణ ప్రాంతంలో నివసించే తల్లులు మరియు పిల్లల సంరక్షణ కేంద్రాలు. వీటిని ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీస్ కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లల్లో ఆకలి, పోషకాహారలోపం వంటి సమస్యలను నివారించేందుకు 1975లో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది.
- ❖ వీరు ఆరు రకాల సేవలను అందిస్తారు – మహిళలు మరియు చిన్నపిల్లలకు అనుబంధ పోషకాలు సూచించిన సేవలు, ఇమ్యునైజేషన్ (వ్యాధి నిరోధక శక్తిని పెంచే సేవలు) ఆరోగ్య తనిఖీలు పూర్వ పాఠశాల అనియత విద్య, ఆరోగ్యం–పోషకాహార విద్యను అందించడం.

## కడక్‌నాథ్ కోడి మాంసానికి భౌగోళిక గుర్తింపు

మధ్యప్రదేశ్‌లోని జబువా జిల్లాకు చెందిన ప్రసిద్ధ కడక్‌నాథ్ కోడి మాంసానికి భౌగోళిక గుర్తింపు లభించింది.

- ❖ ఈ జిఐ నమోదిత హోదా 2022 ఫిబ్రవరి 7 వరకు 5 సంవత్సరాల పాటు అమలులో ఉంటుంది.

**కడక్‌నాథ్:**

- ❖ కడక్‌నాథ్ అనేది దాని రుచికరమైన ఔషధ విలువలు కలిగిన నల్లమాంసం (కాళి–మసి) కి ప్రసిద్ధి.
- ❖ భారతదేశ పౌల్ట్రీకి చెందిన ఈ కడక్‌నాథ్ కోడి నల్లని ఈకలనే కాక మాంసం కూడా నల్ల రంగులో కలిగి ఉంటుంది. ఇది ఇతర సాధారణ కోళ్ళతో పోల్చినపుడు తక్కువ కొవ్వు (కొలెస్ట్రాల్) స్థాయిని కలిగివుంది.
- ❖ కడక్‌నాథ్ ముఖ్యంగా జుబువాలోని గిరిజన ప్రాంతాల్లో కనబడుతుంది. జబువా, ధర్ జిల్లాలోని భిల్, భిలాలా గిరిజన జాతుల చేత అరుదుగా ఈ పౌల్ట్రీలు నిర్వహించబడతాయి.
- ❖ దీనిని స్థానికంగా కళామసి అని పిలుస్తారు.

# ఆర్థికాంశాలు

## మొహాలిలో నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఉమెన్

మొహాలీలో మహిళల కోసం జాతీయ నైపుణ్య శిక్షణా సంస్థ (ఎన్ఎస్‌టిఐ) శాశ్వత ప్రాంగణ నిర్మాణానికి  ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు.

- ❖ చండీఘడ్‌లో భారతదేశపు తొలి ఫోన్ మార్గదర్శకం- మొబైల్ యాప్ గో వాట్స్ దట్ ను ప్రారంభించారు.
- ❖ అదేవిధంగా దివ్యాంగుల కోసం ప్రధానమంత్రి కౌశల్ కేంద్రంను ప్రారంభించారు.

**ఎన్ఎస్‌టిఐ:**

- ❖ పంజాబ్‌కోసం ఇది తొలి ఎన్ఎస్‌టిఐ కాగా భారతదేశంలో ఈ తరహా సంస్థల్లో మహిళల కోసం కేటాయించిన వాటిలో మొట్టమొదటిది.
- ❖ సౌందర్య సంరక్షణ, సౌందర్యశాస్త్రం, ఫ్యాషన్ డిజైన్ వంటి సంప్రదాయ నైపుణ్యాలనే కాక వివిధ రకాలకు చెందిన అధునాతన సాంకేతికతలలో ఈ సంస్థ ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తారు.

## కన్సెషనల్ ఫైనాన్సింగ్ స్కీమ్ పొడిగింపుకు కేబినెట్ ఆమోదం

- ❖ 2018 నుండి 2023 వరకు మరో ఐదు సంవత్సరాల పాటు కన్సెషనల్ ఫైనాన్సింగ్ స్కీమ్ (సిఎఫ్ఎస్) పొడిగింపుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.
- ❖ విదేశాల్లో వ్యూహాత్మకంగా ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం భారతీయ సంస్థల బిడ్డింగ్‌ను ప్రోత్సహించేలా ఈ నిర్ణయం తీసుకున్నారు.
- ❖ ఈ సిఎఫ్ఎస్ కింద భారత ప్రభుత్వం 2015–16 నుండి వ్యూహాత్మకంగా ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం భారతీయ కంపెనీలకు ప్రోత్సాహకాలు ఇస్తోంది.

**సిఎఫ్ఎస్:**

- ఈ పథకం కింద విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ భారతదేశ వ్యూహాత్మక ఆసక్తుల దృష్ట్యా అవస్థాపనా సదుపాయాల కల్పనల ప్రాజెక్టును ఎంపిక చేసి ఆర్థిక వ్యవహారాల విభాగానికి పంపిస్తుంది.
- ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి నేతృత్వంలోని కమిటీ ఈ ప్రాజెక్ట్యులకు ఆర్థిక సహాయాన్ని అందించే అంశాన్ని పరిశీలించి నిర్ణయిస్తుంది.
- ఈ కమిటీ చేత ఆమోదం పొందితే సిఎఫ్ఎస్ కింద సంబంధిత ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేసేలా ఎగ్జిమ్ బ్యాంక్‌కు ఆర్థిక వ్యవహారాల శాఖ లేఖను జారీ చేస్తుంది.
- రాయితీతో కూడిన ఆర్థిక సాయాన్ని అందించేందుకు మార్కెట్ నుండి వనరులను సృష్టించే ఎక్స్‌పోర్ట్-ఇంపోర్ట్ బ్యాంక్ ద్వారా ఈ పథకం ప్రస్తుతం నిర్వహించబడుతోంది.

# ముఖ్యమైన తేదీలు

## వరల్డ్ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ (ఆగష్టు 1-7)

ప్రతీఏటా ఆగష్టు 1-7ను వరల్డ్ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ (ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు) గా జరుపుతారు.

- దీనిని వరల్డ్ అలయన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ యాక్షన్ (డబ్ల్యుఎబిఎ) డబ్ల్యూహెచ్ఓ, యూనిసెఫ్ నిర్వహిస్తాయి.
- తొలి ఆరునెలల కాలంలో శిశువుకు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందించే తల్లిపాలను ఇచ్చేలా ప్రోత్సహించడం ఈ వారోత్సవాల ఉద్దేశ్యం.
- భారత ప్రభుత్వం తల్లిపాల ఆవశ్యకతను పెంపొందించేందుకుగాను ఆరోగ్య మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఎమ్ఎఎ-మదర్స్ అబ్సల్యూట్ యాక్షన్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.
- ప్రపంచవ్యాప్తంగా పుట్టగానే తల్లిపాలను అందిస్తున్న దేశాలపై యూనిసెఫ్ రూపొందించిన నివేదికలో శ్రీలంక అగ్రస్థానంలో ఉండగా భారతదేశం 56వ స్థానంలో (76 దేశాలలో) నిలిచింది.
- ప్రపంచవ్యాప్తంగా జన్మించిన గంటలోపే తల్లిపాలను అందుకుంటున్న వారిసంఖ్య ప్రతి ఐదుగురిలో ఇద్దరు మాత్రమే.

# పాలిటీ అండ్ గవర్నెన్స్

## జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం బిల్లు 2018

మణిపూర్‌లోని ఇంఫాల్‌లో భారతదేశపు తొలి జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఉద్దేశించిన నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లు 2018ని లోక్‌సభ 2018 ఆగష్టు 3న ఆమోదించింది.

- ఈ విశ్వవిద్యాలయం క్రీడా విద్య, పరిశోధన, శిక్షణ వంటి సేవలను అందిస్తుంది.
- ఈ బిల్లు 2018 మేలో విధించిన నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆర్డినెన్స్ 2018 (జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం ఆర్డినెన్స్ 2018) స్థానంలో రూపొందించబడింది.

**బిల్లు ముఖ్యాంశాలు:**

- ఈ బిల్లు మణిపూర్‌లో ఒక జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అనుమతిస్తుంది.

  – క్రీడా విజ్ఞానం – క్రీడల సాంకేతికత
  – క్రీడల నిర్వహణ – క్రీడా శిక్షణ వంటి అంశాలలో క్రీడా విద్యను అందిస్తుంది.
- ఇది జాతీయ క్రీడా శిక్షణ కేంద్రంగాను వ్యవహరిస్తుంది.
- దేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా క్రీడా ప్రాంగణాలు, విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయవచ్చు. డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికేట్ల జారీలో ఈ విశ్వవిద్యాలయం సాధికారత కలిగి ఉంటుంది.
- ఈ విశ్వవిద్యాలయం పరిధిలో వివిధ అథారిటీలను ఈ బిల్లు ప్రతిపాదించింది అవి – కోర్టు; ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, అకడమిక్ అండ్ యాక్టివిటీ కౌన్సిల్, బోర్డ్ ఆఫ్ స్పోర్ట్స్ స్టడీస్.
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ వనరుల నుండి ఫీజుల రూపంలో స్వీకరించిన నిధులతో ఒక నిధిని నిర్వహిస్తుంది.

# పథకాలు

## 5 కోట్ల మార్క్ చేరిన 'ఉజ్వల' కార్యక్రమం

ప్రధానమంత్రి ఉజ్వల యోజన 5 కోట్ల మార్క్‌ను చేరింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పిఎమ్‌యువై) కింద 5 కోట్ల ఎల్‌పిజి కనెక్షన్‌ను లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ఢిల్లీకి చెందిన తకర్దిరన్‌కు అందజేసింది.

**లక్ష్యం:**

- పిఎమ్‌యువై ద్వారా తొలుత 2019 మార్చి 31నాటికి 5 కోట్ల పేదరిక రేఖ దిగువన గల కుటుంబాలకు ఉచిత ఎల్‌పిజీ కనెక్షన్‌ను అందజేయాలి.
- కాగా, రికార్డు స్థాయిలో కార్యక్రమం ప్రారంభించిన 28 నెలల్లోనే ఈ లక్ష్యాన్ని చేరుకుంది.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, ఈ పథకం భారీ విజయాన్ని దృష్టిలో పెట్టుకుని మరో రూ.12800 కోట్ల బడ్జెట్ కేటాయింపులతో లక్ష్యాన్ని 8 కోట్ల కుటుంబాలకు మార్చారు.

**ప్రధాన మంత్రి ఉజ్వల యోజన:**

- కేంద్ర ప్రభుత్వం 2016 మే 1న ప్రధానమంత్రి ఉజ్వల యోజన కార్యక్రమాన్ని స్వచ్ఛ ఇంధన, బెహతర్ జీవన్, అనే శీర్షికతో ప్రారంభించింది.
- ఈ పథకాన్ని పెట్రోలియం సహజవాయువు మంత్రిత్వశాఖ తన చమురు మార్కెటింగ్ కంపెనీల ద్వారా అమలు చేస్తోంది.